నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12

# బరాబరి

- పది నియోజకవర్గాల్లో 229 మంది అభ్యర్థులు
- నామినేషన్లు ఉపసంహరించుకున్న 39 మంది
- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు తప్పని రెబల్స్ బెడద
- ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల సక్సెస్‌తో శ్రేణుల్లో మరింత జోష్

శాసనసభ ఎన్నికలకు సంబంధించి మరో కీలక ఘట్టం ముగిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బరిలో నిలిచిన అభ్యర్థుల లెక్క బుధవారం తేలింది. ఈ నెల 3వ తేదీ నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతోపాటు వివిధ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. పత్రాల్లో వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాలతో ఈ నెల 13న ఎన్నికల అధికారులు స్క్రూట్నీలో కొన్ని నామినేషన్లను తిరస్కరించారు. ఉపసంహరణ గడువు బుధవారం ఉండడంతో 39 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఖమ్మం జిల్లాలో 134 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. పాలేరు, ఇల్లెందు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులను ఆ పార్టీ నేతలు బుజ్జగించినా ససేమిరా అంటూ ఎన్నికల బరిలో నిలిచారు. కాగా.. ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సభలు సక్సెస్ కావడంతో జోష్ మీదున్న బీఆర్ఎస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు.

– ఖమ్మం, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 02లో..





కూరగాయల మార్కెట్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్

## వేరే పార్టీల అవసరం లేదు..

ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ ఇంటి ముందు కనిపిస్తూనే ఉంది..
బీఆర్ఎస్‌ను గెలిపించండి.. మరింత అభివృద్ధికి చోటివ్వండి..
మార్కెట్‌ను తరలించేందుకు ప్రయత్నించింది 'తుమ్మల'
కానీ ఎన్నికల సమయంలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు..
బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త కట్టడాలు వస్తాయి.. ఉన్నవి వెళ్లవు..
హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

12



ప్రచారంలో మాట్లాడుతున్న పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

## మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం..

- కొత్త మ్యానిఫెస్టోతో మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకుందాం..
- కూసుమంచి మండల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ
- కేసీఆర్ పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు: మాజీ మంత్రి సంభాని

వివరాలు 12లో..

## కాంగ్రెస్ వస్తే అధోగతే..



వేంసూరు ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర, పక్కన ఎంపీ పార్థసారథిరెడ్డి

- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- దశాబ్దాలు పాలించినప్పటికీ కాంగ్రెస్ చేసిన అభివృద్ధేమీ లేదు..
- బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర
- కేసీఆర్ వల్లనే సేవ చేసే అవకాశం వచ్చింది: ఎంపీ పార్థసారథిరెడ్డి

వివరాలు 12లో..

## మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..

- వ్యవసాయ రంగంలో ముందున్న తెలంగాణ
- నా బలం, బలగం కార్యకర్తలే.. : వైరా అభ్యర్థి బానోత్ మదన్‌లాల్
- పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం

వివరాలు 12లో..



వైరా మండలంలో ప్రచారంలో ప్రజలకు అభివాదం తెలుపుతున్న వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

## కాంగ్రెస్‌కు విలువ లేదు



ముదిగొండ మండలంలో ప్రచారంలో ఓటర్లకు అభివాదం చేస్తున్న మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

ఇక ఆ పార్టీ నేతలు ఇస్తున్న ఆరు గ్యారెంటీ హామీలకు అసలే లేదు..
దళితబంధు గురించి మాట్లాడే అర్హత భట్టికి ఎంతమాత్రమూ లేదు..
ముదిగొండ ప్రచారంలో బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు

వివరాలు 12లో..